రేపు క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 20 : ఉమ్మడి ఖమ్మంజిల్లా అండర్-17 బాలికల క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు ఈ నెల 22వ తేదీ ఆదివారం ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల విద్యాశాఖల అధికారులు ఈ.సోమశేఖరశర్మ, ఎం.వెంకటేశ్వరాచారి శుక్రవారం ప్రకటనల్లో తెలిపారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతూ, 1-1-2008 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 22న ఉదయం 9గంటల వరకు స్టేడియం వద్దకు చేరుకోవాలన్నారు. ఇంటర్ విద్యార్థులు పదో తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. అర్హత పత్రాలు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేదిలేదని ఉమ్మడి జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శులు కే.నర్సింహామూర్తి, వాసిరెడ్డి నరేష్‌కుమార్ వెల్లడించారు. ఉభయ జిల్లాల్లోని వ్యాయామ దర్శకులు నిబంధనలను పాటిస్తూ క్రీడాకారులు హాజరయ్యేలా చూడాలని కోరారు.

త్రివేణిలో గణిత దినోత్సవ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్‌లో...

భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాకీరుల్లా, శాస్త్రి, సునంద, శ్రీనివాస్, దుర్గాప్రసాద్, శ్రీజ పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్‌ను సందర్శించిన ఎస్‌బీఐటీ విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 : ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ సంస్థను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సాఫ్ట్‌వేర్ పనితీరును విద్యార్థులు అర్థం చేసుకునేలా సంస్థ ప్రతినిధులు ప్రజెంటేషన్ ఇచ్చారన్నారు. ఇన్ఫోసిస్‌తో చేసుకున్న అవగాహన ఒప్పందంతో ఈ అవకాశం దక్కిందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ధాత్రి, సంస్థ రిలేషన్‌షిప్ మేనేజర్ నివాస్, సిమ్రాన్, అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్‌కుమార్, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ ఉపాధ్యాయులకు వచ్చే సంవత్సరం రాష్ట్రస్థాయి సెమినార్‌లో పాల్గొనేందుకు ఆసక్తి గల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, డీఎస్‌వో జగదీశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమినార్‌లో ప్రధాన అంశం సైన్స్ ఇన్ అవర్ వరల్డ్‌గా ఉంటుందని పేర్కొన్నారు. ఉప అంశాలుగా సైన్స్ బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎకలాజికల్ బ్యాలెన్స్ ఫెడ్ ఎడ్యుకేషన్-రోల్ ఆఫ్ టీచర్స్ సైన్స్ ఎడ్యుకేషన్ స్థాయి పెంపునకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలు, రసాయన శాస్త్రం అభ్యసనపై సెమినార్ పత్రాలు రూపొందించుకొని పాల్గొనవలసి ఉంటుందన్నారు.

సీఈవో పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

బోనకల్లు, డిసెంబర్ 20: బోనకల్లు మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్‌కు తాత్కాలిక పద్ధతిలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో)గా పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ కంపెనీ చైర్మన్ షేక్ రెహానా, ఏపీఎం వై పద్మాలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ అగ్రికల్చర్, అగ్రికల్చర్ బిజినెస్ మేనేజ్‌మెంట్, డిప్లొమా తత్సమాన అర్హతలు కలిగి ఉండాలి. కంప్యూటర్‌లో పరిజ్ఞానం కలిగి 35 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న అభ్యర్థులు ఈ నెల 28 సాయంత్రం 5 గంటల లోపు ఐకేపీ స్నేహాంజలి మండల సమాఖ్య కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎఫ్‌పీసీలో విధానం కలిగిన కుటుంబ సభ్యులకు, ఎస్‌హెచ్‌జీ సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

28 నుంచి 31 వరకు ఏపీజీవీబీ సేవలు నిలిపివేత

ఎర్రుపాలెం, డిసెంబర్ 20: ఏపీజీవీబీ కు సంబంధించి రాష్ట్రంలోని బ్రాంచీలన్నీ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్న నేపథ్యంలో ఈ నెల 28 నుంచి 31 వరకు ఏపీజీవీబీ సేవలు నిలిచిపోతాయని ఎర్రుపాలెం ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విలీనం కారణంగా ఖాతానెంబరు మారదని, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ మార్పు ఉంటుందని తెలిపారు. ఏటీఎం కార్డులు, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్ తిరిగి కొత్తగా తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, డిసెంబర్ 20: కల్లూరు మండలంలోని బత్తులపల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10:00 నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని కల్లూరు ఏఈ పీ వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బత్తులపల్లి, సాంబయ్యబంజర, కొర్లగూడెం, కొత్తనారాయణపురం, రామకృష్ణాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

నేడు రఘునాథపాలెంలో..

రఘునాథపాలెం, డిసెంబర్ 20: విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా శనివారం బాలప్పేట ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జయనగర్ కాలనీ, బల్లేపల్లి, బాలప్పేట, బాలప్పేటతండాలకు సరఫరా ఉండదన్నారు.

క్రమశిక్షణతో గౌరవ ప్రదమైన జీవితం

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

కూసుమంచి, (నేలకొండపల్లి), డిసెంబర్ 20: విద్యార్థులకు క్రమశిక్షణ చాలా ముఖ్యమైందని, వారికి నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అది వారికి గౌరవ ప్రదమైన జీవితాన్ని ఇస్తుందని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం పాఠశాల వార్షికోత్సవంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా అంతా కలిసి విద్యార్థులకు బోధనతో పాటు ఇంగ్లిష్‌పై పట్టు సాధించేలా చేస్తే మంచి కెరియర్ ఉంటుందన్నారు. పిల్లలు రోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉందన్నారు. నేటి పిల్లలు మంచి నడవడి, విద్య, క్రమశిక్షణ అందిస్తే అవి భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందన్నారు.15 సంవత్సరాలు కష్ట పడి చదివితే భవిష్యత్ ఎంతో గొప్పగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలను తిలకించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాణిక్యరావు జాదవ్, ఎంపీడీవో యర్రయ్య, ఎంఈవో చలపతిరావు, ఏవో రాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

చట్టప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 20 : అనాధ పిల్లలను తల్లిదండ్రులు చట్టప్రకారం దత్తత తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్‌లో చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న అమెరికాలో నివాసం ఉంటున్న ఖమ్మంకు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం చట్టభద్రత కల్పిస్తుందని తెలిపారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమన్నారు. దత్తత పట్ల ఆసక్తి గలవారు http//cara.wcdc.gov.in నందు రిజిష్టర్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్‌రెడ్డి, డీసీపీవో టీ.విష్ణువందనతోపాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ

మామిళ్లగూడెం, డిసెంబర్ 20 : త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజవకర్గాల వారిగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్‌లు భద్రపరిచిన గదులను మొదటి అంతస్తులో భద్రపరిచిన వీవీ ప్యాట్ గది సీల్‌ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేసి పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డీటీ అన్సారీ, అగ్నిమాపకశాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రీనివాస్, విద్యాసాగర్, ప్రకాష్, ఉమాశంకర్, కృష్ణప్రసాద్, హుస్సేన్ ఉన్నారు.

అందాల పోటీల్లో వీఎం బంజర మహిళకు ద్వితీయస్థానం

పెనుబల్లి, డిసెంబర్ 20: రాజస్తాన్‌లో ఇటీవల జరిగిన అందాల పోటీల్లో మండలంలోని వీఎం బంజరకు చెందిన మహిళ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదే గ్రామానికి చెందిన జెన్నారెడ్డి నరసింహారెడ్డి రిటైర్డ్ సీఐ. ఈ ప్రాంత వాసులకు ఆయన సుపరిచితుడు. ఆయన రెండో కుమార్తె రజినిరెడ్డి ఈ పోటీల్లో ద్వితీయస్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా 140మంది మహిళలు పాల్గొన్న ఈ పోటీల్లో రజినిరెడ్డి ద్వితీయస్థానం సాధించడంతో నిర్వాహకులు ఆమెకు కిరీటం బహూకరించారు. వీఎం బంజర ప్రాంతం నుంచి వెళ్లి అందాల పోటీల జాతీయస్థాయిలో రెండో స్థానంలో నిలవడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు రజినిరెడ్డి తెలిపారు.

అందాల సుందరిగా నిలిచిన రజినిరెడ్డి

చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

బోనకల్లు, డిసెంబర్ 20: అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ ఆదేశించారు. శుక్రవారం తెలంగాణ- ఆంధ్రా సరిహద్దు ప్రాంతమైన మండలంలోని చొప్పకట్లపాలెం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం తనిఖీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రా ప్రాంతం నుంచి ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాల ద్వారా తెలంగాణలోకి ధాన్యం తరలించడం నిషేధమన్నారు. మన రాష్ట్రంలో క్వింటాకు రూ. 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో ఆంధ్రా ప్రాంతంలో మార్కెట్ కంటే మన ప్రాంతంలోనే ధాన్యానికి రూ.500 అదనంగా వస్తుందన్నారు. దీనికోసం వ్యాపారస్తులు అక్రమంగా ధాన్యాన్ని రవాణా చేసే అవకాశం ఉందన్నారు. ధాన్యాన్ని తరలిస్తూ పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో గుగులోత్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమాజంలోని రుగ్మతలను యువత రూపుమాపాలి

ముదిగొండ, డిసెంబర్ 20: సమాజంలోని అనేక రుగ్మతలను యువత రూపుమాపాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ముదిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మేరాభారత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని ముందుకు నడుపుతూ మరింత అభివృద్ధి పర్చటానికి యువత చురుకైన పాత్ర పోషించాలని అన్నారు. వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు సమాజాభివృద్ధికి నడుంబిగించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్, సిబ్బంది వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

దేశ ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 20: బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా అవమానించారని దేశప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమిత్‌షా అంబేద్కర్ పట్ల ఆర్ఎస్ఎస్ బీజేపీకి ఉన్న అవగాహన వ్యక్తం చేశారని, అట్టడుగు వర్గాల పట్ల వారి వైఖరిని చెప్పారన్నారు. ఈ మతోన్మాద చర్యను సీపీఎం ఖండిస్తుందన్నారు.

అమిత్‌షా తన పదవికి రాజీనామా చేయాలి

వైరాటౌన్, డిసెంబర్ 20: పార్లమెంటులో బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి చట్టబద్ధ పదవులకు విలువ లేకుండా చేసిన కేంద్ర హోం శాఖమంత్రి అమిత్‌షా తన పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ శనివారం వైరా డివిజన్ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలోని అంబేద్కర్ విగ్రహాల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేయాలన్నారు.

సత్తుపల్లి డిపోలో కర్టసీ డే వేడుకలు

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 20: ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనతో సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో శుక్రవారం కర్టసీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ప్రయాణికులకు గులాబీ పూలు అందజేసి స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. గమ్యం యాప్‌తో మీరు ప్రయాణించాల్సిన బస్సు ఎక్కడ ఉన్నది తెలుసుకోవచ్చని, ప్రతి ఒక్కరు గమ్యం యాప్‌ను ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానిక్ ఇంజినీర్ ఎస్.సాహితి, డిపో వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు ఎం.పద్మావతి, సుబ్బారావు, ఏడీసీలు వెంకటయ్య, నాగరాజు, కాంతారావు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ మహిళా ప్రయాణికులకు గులాబీలు అందజేస్తున్న ఆర్టీసీ డిపో మేనేజర్

సీఎంకప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కావేరి

మధిర, డిసెంబర్ 20: జిల్లా స్థాయి సీఎంకప్ కబడ్డీ పోటీల్లో మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి కనకపూడి కావేరి తన ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయి సీఎంకప్ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. మండలస్థాయి స్కూల్‌గేమ్స్‌లో సీఎంకప్ పోటీల్లో కావేరి బహుమతులు సాధించింది. ఈ నెల 31వ తేదీ నుంచి మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎంకప్ పోటీల్లో కావేరి పాల్గొంటుందని హెచ్ఎం తోట నర్సింహారావు తెలిపారు. కావేరిని శిక్షణ ఇచ్చిన పీడీ మాధవరావును, ఉపాధ్యాయులు బీ.జ్ఞానేశ్వరచారి, బీ. కోటేశ్వరరావు, కే.ఆదాం, పీ.కిషోర్, టీ.జ్యోతిర్మయి, ఎస్.శ్రీదేవి, ఎస్.సంధ్యలక్ష్మి, రామచంద్రరావు, శైలజ, ఎం.స్వాములు, ఎ.కృష్ణమూర్తి, సువర్ణ, ఎన్.సూర్యప్రకాశ్, సీత, గ్రామస్తులు, క్రీడాకారులు అభినందించారు.

కావేరిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కారేపల్లి, డిసెంబర్ 20: ఎన్నికల ముందు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని మాజీ జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరుతో మాట్లాడారు. ఏడాది పాలనలో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను జీర్ణించుకోలేక ప్రజా సమస్యలపై నిలదీస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతుందని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులపై పెట్టి న కేసులను ఉపసంహరించుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. నాయకులు జడల వెంకటేశ్వ ర్లు, గౌసుద్దీన్, జుంకీలాల్, సోమందుల నాగరాజు, బానోత్ రాకే ష్, రామారావు, ధరావత్ వికాస్, భూక్యా మధు, హరీశ్ పాల్గొన్నారు.

ధ్యానంతో ఆరోగ్యం, ధైర్యం, ప్రశాంతం

కూసుమంచి, డిసెంబర్ 20: ధ్యానం మనిషిలో ఆరోగ్యం, ధైర్యం, ఆనందం, ప్రశాంత, ఆత్మ సంతృప్తితో కూడిన జీవనానికి నాంది పలుకుతుందని శ్రీ రామచంద్రా మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ టీ నర్సిహాచారి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్‌లో మూడు రోజుల పాటు నిర్వహించే ధ్యానోత్సవ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ధ్యానంతో దేనినైనా ధైరంగాఎదుర్కొనే శక్తి తోపాటు, వ్యక్తి గత జీవితంలో జరిగే ఘర్షణలు, లోపాలు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం అలవడుతుందన్నారు. మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ ఏ.నరేందర్, కె.అనూరాధ, ఎన్.కరుణాకర్, ఎం.కవిత, భోనగిరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల అభివృద్ధి మన లక్ష్యం

వైరాటౌన్, డిసెంబర్20: విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, అధ్యాపకుల కృషి చేయడం మొదటి లక్ష్యమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీనజ్యోతి అన్నారు. కళాశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఆత్మీయ సంభాషణ కార్యక్రమంలో నిర్వహించారు. విద్యార్థులు టీనేజీలో మంచి చెడు ఆలోచన చేయరని, వారి మీద అనేక దుష్పరిణామాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

నేడు నాలెడ్జ్ ఫెయిర్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: నగరంలోని మిలీనియం స్కూల్‌లో శనివారం నాలెడ్జ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ జాహేద్‌అలీ, ప్రిన్సిపాల్ గోహర్‌తబుస్సుమ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు 400కిపైగా ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్నారని, తెలంగాణ ఖ్యాతిని చాటే అంశాలు, సైన్స్, తెలుగు, హిందీ సబ్జెక్టులలో ప్రాజెక్టులున్నాయన్నారు. ముఖ్యఅతిథిగా డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో శైలజాలక్ష్మి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

మధుకు కందాళ పరామర్శ

కూసుమంచి,(నేలకొండపల్లి), డిశంబర్ 20: నేలకొడపల్లి మండలం చెన్నారంలో మాజీ సర్పంచ్ చాగంటి మధు ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శుక్రవారం చెన్నారం వెళ్లి మధును పరామర్శించారు. ఆయన వెంట ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌పై అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి: సండ్ర

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసును ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హైదరాబాద్, తెలంగాణ ప్రతిష్ఠను పెంచేందుకే ఈ-ఫార్ములా రేసింగ్‌ను అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నిర్వహించారని అన్నారు. దానిని ఓర్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ-ఫార్ములా రేసింగ్‌లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తూ కుట్రపూరితంగా కేటీఆర్‌పై కేసు నమోదు చేయించిందని విమర్శించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన రేవంత్ ప్రభుత్వం.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని దుయ్యబట్టారు.

అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా చంద్రకళ

మామిళ్లగూడెం, డిసెంబర్ 20: పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్(ఏవో)గా బి.చంద్రకళ శుక్రవారం బాధ్యతలు స్వీకరించా రు. అనంతరం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వరంగల్ కమిషనరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ ఏవోగా ఉద్యోగోన్నతిపై ఖమ్మంకు బదిలీ అయ్యారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావును సైతం మర్యాద పూర్వకంగా కలిశారు.

సీపీ సునీల్‌దత్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఏవో చంద్రకళ

ఎస్సై హరితను కలిసిన హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ బాధ్యులు

పెనుబల్లి, డిసెంబర్ 20: కల్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డీ హరితను ఆలిండియా హ్యూమన్‌రైట్స్ జాతీయ విధి నిర్వహణ అధ్యక్షుడు కటుకూరి రత్నతారక్ రాజన్న, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వినుకొండ శ్రీనివాసరావు శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో కలిశారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలతో పాటు, హ్యూమన్‌రైట్స్ బాధ్యులు సహాయ సహకారాలు అందించడం సంతోషకరమని, కలిసికట్టుగా మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఆమె తెలిపినట్లు పేర్కొన్నారు.

ఎస్సైను అభినందిస్తున్న రత్నతారక్ రాజన్న

రైతుల పక్షపాతి ఓం ప్రకాశ్ చౌతాలా: నామా

ఖమ్మం, డిసెంబర్ 20 : భారత 6వ ఉప ప్రధాని దరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల బీఆర్ఎస్ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఓం ప్రకాశ్ చౌతాలాతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

వీధి వ్యాపారుల లైట్ల తొలగింపు

ఖమ్మం, డిసెంబర్ 20 : నగరపాలక సంస్థ పరిధిలోని చిరు వ్యాపారుల వద్ద ఉన్న ఛార్జింగ్ లైట్లను నగరపాలక సంస్థ సిబ్బంది శుక్రవారం తొలగించారు. వీధి వ్యాపారులు సాయంత్రం నుంచి రాత్రి గంటల వరకు టిఫిన్ సెంటర్లు, పండ్లు, కూరగాయలు ఇతర చిన్న వ్యాపారాలు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. వారి వ్యాపారాలకు అవసరంగా ఉండేందుకు కిరాయికి తెచ్చుకున్న ఛార్జింగ్ లైట్లను డీఆర్‌ఎఫ్ బృందం వారు నగరపాలక సంస్థ అధికారుల ఆదేశాల మేరకు వైరా రోడ్డు, ఇల్లెందు రోడ్డు పరిసరాల్లో తొలగించి తీసుకుపోయినట్లు బాధితులు వాపోయారు. తమ చార్జింగ్ లైట్లు తమకు ఇవ్వాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మధిరరూరల్, డిసెంబర్ 20: మండలంలోని సిరిపురం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిర్వహిస్తున్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని రొంపిమల్ల, జాలిముడి, మల్లారం, రామచంద్రాపురం, సిరిపురం, వెంకటాపురం గ్రామాల్లో శనివారం ఉదయం 8:00 నుంచి 10:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని మధిరరూరల్ సెక్షన్ విద్యుత్‌శాఖ ఏఈ మైథిలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బొలేరో ఢీ కొని వృద్ధురాలు మృతి

కారేపల్లి, డిసెంబర్ 20: బొలేరో వాహనం ఢీ కొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మధురానగర్‌తండాకు చెందిన గుగులోత్ లక్ష్మి (60)తన భర్త దేశ్యాతో కలిసి ఆసరా పింఛన్ తీసుకునేందుకు కారేపల్లి బయలుదేరారు. బొక్కలతండాకు చెందిన వాంకుడోత్ సాయి పత్తిబస్తాల లోడుతో ఉన్న బొలేరో వాహనాన్ని వెనకకు రివర్స్ చేస్తూ లక్ష్మి మీద నుంచి వెనుక టైర్ ఎక్కటంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త దైశ్యా ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ దాడులు

వైరా టౌన్, డిసెంబర్ 20: వైరా మున్సిపాలిటీలోని గాంధీనగర్ కాలనీలో ఓ ఇంట్లో కొనసాగుతున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. అక్కడ కొందరు పేకాట ఆడుతున్నారనన విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.80,500 నగదు, 11 సెల్‌ఫోన్లు, మూడు కార్లు, ఒక బైకు స్వాధీనం చేసుకున్నారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలు

మధిర (చింతకాని), డిసెంబర్ 20: పిచ్చికుక్క దాడిలో 8 మంది గాయాలపాలైన ఘటన చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తోటకూరి శాంతమ్మ రామాలయానికి వెళ్లి వస్తుండగా పిచ్చికుక్క వెనుక నుంచి వచ్చి ఆమె కాళ్లను గాయపరిచింది. తీవ్ర రక్తశ్రావం కావడంతో వృద్ధురాలిని ఖమ్మం తరలించారు. రామాలయం ఎన్ఎస్పీ కాలనీకు చెందిన వడ్లానపు రజిని, మేకల నాగమ్మ, దేశబోయిన వీరలక్ష్మీ, బొడ్డుపల్లి సుజాత, అమరబోయిన పుల్లారావుతో పాటు, మరో ఇద్దరు చిన్నారులను గాయపరిచింది. పిచ్చికుక్కను స్థానికులు చంపి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఖననం చేశారు. కుక్క కాటు గురైనటువంటి వారిని చింతకాని ప్రభుత్వ ఆసుపత్రిలో టీకాలు వేయించుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, డిసెంబర్ 20: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. 54 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13,81,500 విలువైన చెక్కులు అందించారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ బ్రాంచి (13018)
ఇం.నెం.8-1-384, 385 & 468, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు, సహ- రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయాల అసలు మొత్తం మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువల్ల ఈ బహిరంగ నోటీసు రూపంలో వారికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు/NPA తేది	ఆస్తుల వివరాలు	బకాయి మొత్తం
M/s. Maiwir ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత). 1వ అంతస్తు, ASR క్రియేస్ట్ ప్లాట్ నెం.42 మరియు 43, ఇమేజ్ గార్డెన్ రోడ్, మాధాపూర్, హైదరాబాద్, టిఎస్-200081 (రుణగ్రహీత). **శ్రీ శరత్ చంద్ర పారుపల్లి** విల్లా నెం.30, సర్వే నెం.338, ఎక్తా హైల్యాండ్ పార్క్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫైనాన్షియల్ జిల్లా, గచ్చిబౌలి, హైదరాబాద్-500032 (డైరెక్టర్). **శ్రీ వీర భద్ర రావు పారుపల్లి తండ్రి రాధా క్రిష్ణయ్య,** 6-1-23, SR BGNR కాలేజ్ సమీపాన, KMM, VDPS కాలనీ, ఖానాపురం హవేలి, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్-507002 (డైరెక్టర్/తనఖాదారు) **శ్రీమతి వైష్ణవి నాలగంపల్లి పాపుదేశి భర్త శ్రీ శరత్ చంద్ర పారుపల్లి,** విల్లా నెం.30, సర్వే నెం.338, ఎక్తా హైల్యాండ్ పార్క్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫైనాన్షియల్ జిల్లా, గచ్చిబౌలి, హైదరాబాద్-500032 (హామీదారు). **శ్రీ పారుపల్లి రాము తండ్రి రాధా కృష్ణయ్య,** ఇం.నెం.6-3-154/బి/జె7/జె8, బ్యాంక్ కాలనీ, NSP రోడ్, ఖమ్మం అర్బన్, ఖానాపురం హవేలి రూరల్, ఖమ్మం, తెలంగాణ-507002, (తనఖాదారు/హామీదారు). **NPA తేది: 05/11/2024**	1) **టైటిల్ హోల్డర్ పేరు: M/s. Maiwir ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్** స్టాక్ మరియు ఇన్వెంటరీస్ స్టాక్ మరియు బుక్ డెట్స్ తనఖా 1) **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ వీర భద్ర రావు పారుపల్లి తండ్రి రాధా కృష్ణయ్య మరియు శ్రీ పారుపల్లి రాము తండ్రి రాధా కృష్ణయ్య.** ఖానాపురం హవేలి రెవెన్యూ గ్రామం, ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో పార్ట్ వద్ద గల, సంబంధిత ఇం.నెం.15-11-79 & 15-11-103, ఇం.నెం.6-1-103 (పాత ఇం.నెం.6-1-60/2), ఆస్తి 1 మరియు ఆస్తి 4పై నిర్మించబడిన, ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ మరియు నివాస బిల్డింగ్‌తో సహా, సర్వే నెం. 272/ఎఎలో 980-55 చ.గజాలు విస్తీర్ణం ఐటం ఆస్తి 1 నుండి 4 (దిగువ ఇచ్చిన విధంగా) యావత్తు, సరిహద్దులు: తూర్పు: బి.నరసింహ రావు ఇల్లు మరియు పి.వీరభద్ర రావు మరియు ఆర్.రాము (ఇందులో తనఖాదారు) ఖాళీ స్థలం, పడమర: జి.మధుసూదన్ రావు ఇల్లు మరియు పి.వీరభద్ర రావు మరియు పి.రాము (ఇందులో తనఖాదారు) భూమి, ఉత్తరం: 30 అ.వెడల్పు రోడ్, దక్షిణం: 100 అ.వెడల్పు pwd రోడ్. **షెడ్యూల్ ఆస్తి: 1 (డాక్యుమెంట్ నెం.4180/2008)** ఖానాపురం హవేలి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.272/ఎఎలో ప్లాట్ నెం.1 మరియు ప్లాట్ నెం.2 పార్ట్ ప్రకారం, 412-505 చ.గజాలు= 344-89 చ.మీటర్లు అనుబంధ భూమితో ఆర్‌సిసి రూఫ్, ఇం.నెం.15-11-72 ప్రకారం నిర్మించబడిన ప్లింత్ ఏరియా 1772-05 చ.అ., సరిహద్దులు: తూర్పు: మోహియుద్దీన్ ఖాళీ భూమి, పడమర: బోడెపూడి మధుసూదన్ ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నెం.8, 9, 9/బి పార్ట్ మరియు ప్లాట్ నెం.10, దక్షిణం: 100 అ.వెడల్పు pwd రోడ్. **షెడ్యూల్ ఆస్తి: 2 (డాక్యుమెంట్ నెం.7646/2011)** ఖానాపురం హవేలి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.272లో మరియు కాంపౌండ్ వాల్ 30 RFTతో దానిలో కూలగొట్టిన ఇల్లుపై ప్లాట్ నెం.9/బి ప్రకారం, 300-00 చ.గజాలు= 250-83 చ.మీటర్లు ఖాళీ భూమి, ఇం.నెం.15-11-73 ప్రకారం, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.9/ఎలో బుగ్గవీటి నరసింహ రావు ఇల్లు మరియు గోడ, పడమర: ప్లాట్ నెం.9లో ద్రౌపది ఇల్లు మరియు భూమి, ఉత్తరం: గ్రామ పంచాయతీ రోడ్, దక్షిణం: కొనుగోలుదారు ప్లాట్ నెం.1. **షెడ్యూల్ ఆస్తి: 3 (డాక్యుమెంట్ నెం.7647/2011)** ఖానాపురం హవేలి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.272లో మరియు కాంపౌండ్ వాల్ 30 RFTతో దానిలో కూలగొట్టిన ఇల్లుపై ప్లాట్ నెం.8 మరియు ప్లాట్ నెం.9 పార్ట్ ప్రకారం, 85-55 చ.గజాలు= 71-52 చ.మీటర్లు ఖాళీ భూమి, ఇం.నెం.15-11-73 ప్రకారం, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.9లో కొనుగోలుదారు ఇల్లు, ఇం.నెం.15-11-73, పడమర: బోడెపూడి మధుసూదన్ రావు ఖాళీ స్థలం, ఉత్తరం: కాటమనేని ద్రౌపతి ఇల్లు మరియు గోడ, దక్షిణం: ప్లాట్ నెం.8 మరియు ప్లాట్ నెం.9 పార్ట్. **షెడ్యూల్ ఆస్తి: 4 (డాక్యుమెంట్ నెం.6994/2013)** ఖానాపురం హవేలి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.272లో ప్లాట్ నెం.8 మరియు ప్లాట్ నెం.9 పార్ట్ ప్రకారం, ప్లింత్ ఏరియా 688/93 చ.అ.పై నిర్మించబడిన, 182-50 చ.గజాలు= 152-59 చ.మీటర్లు ఖాళీ భూమి, ఆర్‌సిసి రూఫ్ నివాస ఇల్లు ఇం.నెం.6-1-103 (పాత ఇం.నెం.6-1-60/2), ఇం.నెం.15-11-73 ప్రకారం, సరిహద్దులు: తూర్పు: కొనుగోలుదారు ఖాళీ భూమి, పడమర: పారుపల్లి వీర భద్ర రావు ఖాళీ స్థలం, ఉత్తరం: మున్సిపల్ రోడ్ (గ్రామ పంచాయతీ రోడ్), దక్షిణం: కొనుగోలుదారు భూమి. 2) **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ వీర భద్ర రావు పారుపల్లి తండ్రి రాధా కృష్ణయ్య** మున్సిపల్ ఇం.నెం.8-3-59 మరియు 8-3-59/1 ప్రకారం, ఖమ్మం టౌన్ నిజాంపేట్ ఏరియా, 850.00 చ.గజాలు= 710.71 చ.మీటర్లు విస్తీర్ణం ఖాళీ సైట్‌తో కూలగొట్టిన MGT రూఫ్ ఇల్లుపై ఖాళీ సైట్, సరిహద్దులు: ఉత్తరం: డా.మువ్వ లక్ష్మీ రాజేశ్వరి ఇల్లు, భూమ హనుమంత్ రావు మరియు భూమా క్రిష్ణమూర్తి ఇల్లు, దక్షిణం: చిక్కుల్ల ముత్తయ్య, చింతల భాగ్యమ్మ మరియు చింతల మంగయ్య ఖాళీ స్థలం మరియు ఇల్లు, తూర్పు: మున్సిపల్ రోడ్ మరియు మున్సిపల్ గల్లి, పడమర: నిజాంపేట్ మజీద్. 3) **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ వీర భద్ర రావు పారుపల్లి తండ్రి రాధా కృష్ణయ్య** ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపల్ ఏరియా, ఖానాపురం హవేలి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, సర్వేనెం.230లో మరియు 672.00 చ.గజాలు= 561.80 చ.మీటర్లు విస్తీర్ణం, ఇం.నెం.6-1-9/1 (పాత) మరియు 15-11-23 (కొత్తది) తో సహా, నెం.10 మరియు 11/బి కలిగిన ప్లాట్‌లో ఆర్‌సిసి రూఫ్ నివాస ఇల్లు గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: గిరిధర్ రెడ్డి ఇల్లు, దక్షిణం: చావ శంకర్ రావు ఇల్లు, తూర్పు: 30'.0'' రోడ్, పడమర: 30'.0'' రోడ్.	**రూ. 23,05,23,145.18 (ఇరవై మూడు కోట్ల ఐదు లక్షల ఇరవై మూడు వేల ఒక వంద నలభై ఐదు రూపాయల పద్దెనిమిది పైసలు మాత్రమే),** తదుపరి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సర్వీస్ కొరకు చర్యలు చేపట్టబడుతున్నవి. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవల్సిందిగా పై రుణగ్రహీత(లు) మరియు/లేదా వారి హామీదారు(లు) (వర్తించు విధంగా)లను ఇందుమూలముగా కోరడమైనది. లేని యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు చేపట్టబడతాయి.

తేది: 07-12-2024, ప్రదేశం: హైదరాబాద్. అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616